సిరి ఎఫెక్ట్

# ప్రమాదకరంగా గుమ్మడిదల ఎర్ర చెరువు కట్ట!



- హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన మున్సిపల్ శాఖ
- కట్టకు అడుగడుగున కాలువలు
- కట్ట పరిస్థితిపై ముందే హెచ్చరించిన సిరి దినపత్రిక
- మరో భారీ వర్షానికి కొట్టుకపోయే అవకాశం ?



**(గుమ్మడిదల-సిరిన్యూస్)** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎర్ర చెరువు కట్ట కు అడుగడుగునా పగుళ్లు ఏర్పడినాయి. ఇలాగే వర్షం కురిస్తే కట్ట కొట్టుకుపోయే ప్రమాదం ఉందనడంలో సందేహం లేదు. చెరువు కట్టకు పగుళ్లు ఏర్పడినప్పటికీ చెరువులోకి మాత్రం ఆశించిన స్థాయిలో నీరు రాలేదని చెప్పవచ్చు. ఈ విషయంలో అధికారులు అప్రమత్తమై చెరువు కట్ట మరమ్మత్తులు చేపట్టకపోతే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పవచ్చు. గతంలో ఈ విషయమై సిరి దినపత్రికలో చెరువు కట్టలకు పగుళ్లు జాడ లేని మరమ్మత్తులు అనే శీర్షిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చిన విషయం విధితమే అయినప్పటికీ అధికారుల్లో మాత్రం ఆశించిన స్థాయిలో మరమత్తులు చేయలేకపోయారు.

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అతి పెద్ద చెరువు అయినా ఎర్ర చెరువు కట్ట పరిస్థితి వర్షాల వల్ల పగులు ఏర్పడినాయి. చెరువు కట్ట మరమ్మత్తులను చేపట్టిన సమయంలో ప్రణాళికాబద్ధంగా కట్ట నిర్మాణం చేపట్టకపోవడం మూలాన ఈ సమస్య ఏర్పడిందని చెప్పవచ్చు. ఎర్ర చెరువులో సమృద్ధిగా నీరు నిలువ ఉన్నది అంటే గ్రామంలో మంచినీటి సమస్య ఉండదని చెప్పవచ్చు దాదాపుగా చెరువులో నీరు నిల్వ ఉంటే గ్రామంలో ఉన్న అన్ని వ్యవసాయ బోర్లతో పాటు ఇంటికి ఉపయోగించే బోర్లు సైతం నీరు పుష్కలంగా పోస్తాయని చెప్పవచ్చు. అదేవిధంగా ఈ చెరువు వెనుక వందల ఎకరాల వ్యవసాయం సాగు చేయుటకు అనుకూలమైన పరిస్థితి ఉన్న వ్యవసాయ భూములు ఉన్నాయి. చెరువు కట్ట పరిస్థితి ప్రమాద భరితంగా మారితే గ్రామంలో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పవచ్చు.

## అధికారుల దృష్టికి తీసుకుపోయిన సిరి దినపత్రిక

వర్షాల వల్ల ఎర్ర చెరువు కట్టకు ప్రమాదం ఏర్పడుతుందన్న విషయాన్ని సిరి దినపత్రికలో ఎర్ర చెరువు కట్టకు పగుళ్లు జాడ లేని మరమ్మత్తులు అన్న శీర్షికను ప్రచురించిన విషయం విధితమే అయినప్పటికీ అధికారులు మరమ్మత్తులు చేపట్టకపోవడం మూలాన గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఉందన్న విషయం స్పష్టంగా తెలుస్తుంది.




## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన మున్సిపల్ శాఖ అధికారులు

భారీ వర్షాల వల్ల చెరువుల కట్టల పరిస్థితి ప్రమాద భరితంగా ఉందన్న విషయంపై అధికారులు చెరువు కట్టపై వాహనదారులు గాని మనుషులు గాని తిరగ వద్దు అంటూ హెచ్చరిక బోర్డులను గుమ్మడిదల మున్సిపల్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ బోర్డును ఏర్పాటు చేశారంటే ఎర్ర చెరువు కట్ట పరిస్థితి ప్రమాద భరితంగా ఉందన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది.

## మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఉంది నీటిపారుదల శాఖ ఏఈ ప్రసాద్

ఎర్ర చెరువు కట్టకు మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గుమ్మడిదల నీటిపారుదల శాఖ ఏఈ ప్రసాద్ తెలిపారు. ఎర్ర చెరువు కట్ట పరిస్థితి విషయమై వివరణ కోరగా ప్రస్తుతం ఈరోజు వరకు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపారు. భారీ వర్షాలు కురిస్తే వాటర్ లెవెల్ పెరిగితే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. చెరువులో ఉన్న వాటర్ లెవెల్ పరిస్థితిని పరీక్షించి కట్ట పరిస్థితిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.

# కాలుష్య భూతం

- వర్షం పడితే చాలు పరిశ్రమలకు పండుగే
- వర్షపు నీటితో వ్యర్థ జలాలు బయటకు

**(సిరి న్యూస్ గుమ్మడిదల)** దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ కాలుష్యం పెనుభూతం మండల ప్రజలను పట్టిపీడిస్తుంది. ఈ కాలుష్యాన్ని అరికట్టడానికి అటు కాలుష్య నియంత్రణ అధికారులు గానీ ఇటు పరిశ్రమల యజమాన్యాలు గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. మండలంలో కాలుష్య కారక పరిశ్రమల నుండి వెలుపడే ఘన, ద్రవ, వాయు పదార్థాలను యదేచ్చగా జనావాసాల మధ్య వదులుతూ ప్రజల జీవితాలతో చెలగాటం



ఆడుతున్నారు. పరిశ్రమలు ఇచ్చే కాసులకు ఆశపడి సంబంధిత శాఖ అధికారులు, నాయకులు తమ విధులను విస్మరించడం అందరిని విష్మయానికి గురిచేస్తుంది. కాలుష్య జలాలు వదిలే పరిశ్రమలను మూసివేయాలని గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ పారిశ్రామిక వాడలో ఎక్కడ కూడా కార్యరూపం దాల్చలేదు. అదే కాకుండా పరిశ్రమలు యదేచ్ఛగా కాలుష్య వ్యర్థ వాయు జలాలను వదులుతున్న ఎవరు పట్టించుకోకపోవడం అధికారులు అలసత్వం ఈ మేరకు ఉంటుందో ఇట్టే అర్థమవుతుంది.

## పచ్చని పంట పొలాలతో విరజిల్లిన గ్రామాలు

పచ్చని పంట పొలాలతో జీవనం సాగిస్తున్న గ్రామాల మధ్య రసాయన పరిశ్రమలు ఏర్పాటు జరగడంతో వాళ్ల జీవన స్థితిగతులే మారిపోయాయి. ప్రస్తుతం వ్యవసాయ పంటలకు కాలుష్యంతో ఎందుకు పనికి రాకుండా పోయినాయి. దీంతో ఆ ప్రాంతం వ్యవసాయ పరంగా వెనుకబడిపోయింది. రసాయన పరిశ్రమలు వారికి ఇచ్చిన మోతాదు కంటే ఎక్కువగా రసాయన పదార్థాలను తయారు చేయడం మూలన వచ్చే వ్యర్థ రసాయనాలను బయటకు పంపలేని వీలు లేక పరిశ్రమ పక్కకు ఉన్న పంట పొలాలకు వదులుతూ చేతులు దులుపుకుంటున్నారు. దీనితో పచ్చని పంట పొలాలు పూర్తిగా ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి.

## వరాకాలం వచ్చిందంటే పరిశ్రమలకు పండుగే

వర్షాకాలం వచ్చిందంటే గుమ్మడిదల, జిన్నారం, గడ్డపోతారం, కాజీపల్లి, బొల్లారం పారిశ్రామిక వాడలో ఉన్నా రసాయన పరిశ్రమలకు పండుగే. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థ రసాయనాలను వేస్ట్ మెటీరియల్ ప్లాంట్లకు తరలించాల్సి ఉంటుంది. ప్రతిరోజు ఒక్కో పరిశ్రమకు పరిమితంగా ఉంటుంది కానీ మిగిలిన వ్యర్థ రసాయనాలను వర్షం వచ్చిన రోజు ఆ నీటితో పాటు వ్యర్థ జలాలను బయటకు వదులుతున్నారు. చుట్టుపక్కల ఉన్న చెరువులోకి నీరు చేరడం వల్ల అందులో ఉన్న చేపలు మృత్యువాతకు గురవుతున్నాయి. దీంతో లక్షరాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. దోమడుగు, బొంతపల్లి, మంబాపూర్, గడ్డపోతారం తదితర పరిశ్రమల పక్కకు ఉన్న చెరువులలోకి వ్యర్థ రసాయనాల నీరు చేరడం వల్ల అందులో ఉన్న చేపలు ఎన్నోసార్లు గుత్తివాత గురైన సందర్భాలు చాలా ఉన్నాయి.

